క్లుప్తంగా

మానుకోటలో దొంగల హల్‌చల్


కర్రలతో గస్తీ తిరుగుతున్న యువకులు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో బుధవారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పలు ఇళ్లలో చోరీకి యత్నించారు. దొంగలను స్థానికులు గమనించి కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు. స్థానిక యువకులు అర్ధరాత్రి కర్రలతో గస్తీ నిర్వహించారు. మూడు నెలలుగా కృష్ణ కాలనీలో దొంగలు పలు ఇళ్లలో చోరీకి యత్నించిన విషయం తెలిసిందే. డయల్ 100కు సమాచారం ఇచ్చినా పోలీసులు పట్టించుకోవటం లేదని స్థానికులు తెలిపారు. పెట్రోలింగ్ పెంచి దొంగల బారి నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్య



దంతాలపల్లి : పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని రేపోని గ్రామానికి చెందిన గుర్రాల మంజుల (38) కొంతకాలంగా కడుపు నొప్పి, అరికాళ్ల మంటలతో బాధపడుతోంది. పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నా నయం కాలేదు. దీంతో ఆమె మనస్తాపానికి గురై బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న కలుపు నివారణ మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా గురువారం మృతి చెందింది. ఆమె కొడుకు నితిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కూచిపుడి జగదీష్ తెలిపారు.

ప్రైవేట్ బస్సు ఢీకొని 5 గేదెలు మృతి


మృతి చెందిన గేదెలను తొలగిస్తున్న పోలీసులు, స్థానికులు

మహబూబాబాద్ రూరల్ : ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని 5 గేదెలు మృతి చెందగా మరో రెండు గేదెలకు గాయాలైన ఘటన జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. టౌన్ ఎస్సై ఎస్.రవి కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన దేవరబోయిన రాములుకు చెందిన ఏడు గేదెలు ఏటిగడ్డ తండా శివారులో రోడ్డు దాటుతుండగా వరంగల్కు చెందిన శ్రీనివాస ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో 5 గేదెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో రెండిటికి గాయాలయ్యాయి. ఘటనా స్థలికి బ్లూ కోల్ట్స్ పోలీసులు రాంబాబు, మంగీలాల్ చేరుకుని మృతి చెందిన గేదెలను ప్రధాన రహదారి నుంచి తొలగించారు. బాధిత రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రైతుకు రూ.3.50 లక్షలు నష్టం వాటిల్లింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

డోర్నకల్ : డోర్నకల్ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. ఖమ్మంకు చెందిన తోట రామకృష్ణ స్థానికంగా సిమెంట్ మిల్లర్ డ్రైవర్‌గా పని చేస్తూ బుద్దారం నుంచి ద్విచక్ర వాహనంపై డోర్నకల్‌కు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. అతడ్ని 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బైక్ ప్రమాదంలో వ్యక్తికి..

గార్ల : బైక్ అదుపుతప్పి కింద పడిపోగా వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని గోపాలపురం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. గోపాలపురం గ్రామానికి చెందిన గద్దం కొండల్‌రావు పినిరెడ్డిగూడెంకు బైక్‌పై వెళ్తుండగా కిందపడిపోయాడు. ఆయనకు గాయాలు కావడంతో సీహెచ్‌సీకి, అనంతరం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

14 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

మహబూబాబాద్ అర్బన్ : ఈనెల 14 నుంచి 22 వరకు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని డీఈఓ రామారావు గురువారం తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతుఆయని ఆయన వివరించారు. విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా పరీక్షల విభాగ అధికారి మందుల శ్రీరాములును సెల్ నంబర్ 98497 61012లో సంప్రదించాలని పేర్కొన్నారు.


గూడూరు: తీగలవేణిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


మహబూబాబాద్ రూరల్ : మల్యాలలో..


మరిపెడ రూరల్ : బతుకమ్మతో వస్తున్న ఎమ్మెల్యే

ఊరూరా చెరువుల పండుగ

జిల్లాలోని అన్ని మండలాల్లో ఊరూరా చెరువుల పండుగను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు వేడుకగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, రెడ్యానాయక్ పాల్గొని బతుకమ్మలు, బోనాలతో సందడి చేశారు.
–సాక్షి నెట్‌వర్క్


దంతాలపల్లిలో..


నెల్లికుదురు : పార్వతమ్మగూడెంలో..


కేసముద్రంలో..


పెద్దవంగరలో..


దోర్నకల్ : బొడ్రాయితండాలో..


నర్సింహులపేటలో..


చిన్నగూడూరు : జయ్యారంలో..


గార్లలో..

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


మరిపెడ : మాట్లాడుతున్న ఉపాధ్యాయులు


చిన్నగూడూరులో..

మరిపెడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. మండలంలోని సీతారాంపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పాలని కోరారు. నాణ్యమైన విద్యతోపాటు అనేక సదుపాయాలు లభిస్తున్నట్టు తెలిపారు.

చిన్నగూడూరు : మండలంలోని చిన్నతండాలో జయ్యారం ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు అందించి చదువు పట్ల అవగాహన కల్పించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, నవీన్, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం ఇస్తున్న సెక్యూరిటీ గార్డులు

మహబూబాబాద్ రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకటరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోశాధికారి తుల జనార్దన్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మంగు రాములు, గంగరబోయిన వెంకటనారాయణ, ముల్క సారయ్య, యాకయ్య, సరోజన తదితరులు పాల్గొన్నారు.

కొత్త పీఆర్సీ అమలు చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పీఆర్సీ అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. బియ్యం, పప్పులు, నూనె, పెట్రోల్, డీజిల్, తదితర నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో వేతనాలు పెంచాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సోమ విష్ణువర్ధన్, మండల అధ్యక్షుడు రాచ కొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, బాధ్యులు శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

బయ్యారం : మండల కేంద్రంలో గౌడ సంఘం నేత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గౌడ కులస్తులు గోపయ్య, యాకయ్య, వెంకన్న గురువారం ఆవిష్కరించారు. అనంతరం కాటమయ్య ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామి వారికి అభిషేకాలు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారికి గురువారం పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి 2 గంటలపాటు అభిషేకం చేశారు. చౌడవరపు సుధాకర్–సువర్ణ దంపతులు వస్త్రాలు సమర్పించగా తులసి మాలలను బొడ్ల శ్రీపాల్–పావని దంపతులు అందజేశారు. వస్త్రాలు, తులసి మాలలను స్వామి వారికి అలంకరించి పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.


స్వామివారి నిజరూప దర్శనం

'విత్తనాల బ్లాక్ దందాపై చర్యలు శూన్యం'

మరిపెడ : కొందరు వ్యాపారస్తులు విత్తనాల బ్లాక్ దందాకు పాల్పడుతున్నా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిపెడ, దంతాలపల్లి, తొర్రూర్ పరిసర ప్రాంతాల్లో రైతులకు పత్తి, మిర్చి, వరి విత్తనాలు బ్లాక్ మార్కెట్లో దళారీలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి విత్తనాల బ్లాక్ దందాకు పాల్పడుతున్న వ్యాపారస్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి అవగాహన కల్పించి చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్మిస్తామని కొత్తపల్లి రవి హెచ్చరించారు.

దాశరథి రంగాచార్యులు వర్ధంతి

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న ఆధ్వర్యంలో దాశరథి రంగాచార్యుల 9వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన పోరాటాలను, రచనలను గుర్తు చేసుకున్నారు. దాశరథి జీవిత చరిత్రను యువత అధ్యయనం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.


దాశరథి రంగాచార్యుల విగ్రహానికి పూలమాల వేస్తున్న వైస్ ఎంపీపీ వీరన్న, తదితరులు

కేంద్ర మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

- బీజేపీ ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పి దామోదర్‌రెడ్డి

పాలకుర్తి టౌన్ : ఈనెల 10న పాలకుర్తిలో తలపెట్టిన ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బిఎల్ వర్మ పర్యటను విజయవతం చేయాలని బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో సంయుక్త మోర్చాల సమ్మేళనం నిర్వహిరచనున్నట్లు తెలిపారు. బీజేపీ అనుబంధ విభాగల యువమోర్చా, కిసాన్ మోర్చా, ఓబీసీ మోర్చా, ఎస్సీ ఎస్టీ, మహిళ, మైనారిటీ మోర్చాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల కార్యదర్శులు మారం రవికుమార్, కడుదుల నిరంజన్‌రెడ్డి, ఐర్నేని రామారావు, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

మేరు సంఘం మండల అధ్యక్షుడిగా కీర్తి శ్రీనివాస్



మరిపెడ : మేరు సంఘం మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన కీర్తి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కోటేశ్వరరావు, అడ్‌హక్ కమిటీ కన్వీనర్ మల్లికార్జున్ పర్యవేక్షణలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కీర్తి నర్సింహారావు, కొత్తకొండ సత్యం, నందగిరి జగన్నాథం, కీర్తి రవి, నర్సింహారావు, విజయ్, కార్యదర్శులు నందగిరి రాజేష్, గట్ల శ్రీకాంత్, వెన్ను సాగర్, నందగిరి మురళి, భరత్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వెంకన్న, కీర్తి దిలీప్, ధీకొండ వెంకటేష్, రామగిరి సంజీవ, సర్వేశ్ ఎన్నికైనట్టు ప్రకటించారు.

కనులపండువగా బొడ్రాయి ప్రతిష్ఠ


మహబూబాబాద్ రూరల్ : బొడ్రాయి వద్ద పూజ చేస్తున్న ఎంపీ మాలోత్ కవిత, తదితరులు


కురవి : పూజిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


దోర్నకల్‌లో..

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని శనిగపురం గ్రామ శివారు వీరారం తండాలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండావాసులను గ్రామదేవత సల్లంగ చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ భూక్య శ్రీను, ముత్యం వెంకన్న గౌడ్, చౌడవరపు రంగన్న, మర్నేని రఘు, తదితరులు పాల్గొన్నారు.

మురళీనాయక్ పూజలు

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ భూక్య మురళీనాయక్ బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కురవి : మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన, ముత్యాలమ్మ తల్లి, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠ గురువారం వేడుకగా జరిగింది. బైండ్ల పూజారుల పూజలు, శాలివాహన కులస్తుల బోనాలతో పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన జరిగింది. అనంతరం ముత్యాలమ్మ తల్లి, పోతురాజుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. గ్రామం చుట్టూ బలి చల్లారు. బొడ్రాయి వద్ద రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి బొడ్రాయి దాత బుక్యా వీరన్న–స్వాతి దంపతులు వీరభద్ర స్వామి చిత్రపటాలను బహూకరించారు.

డోర్నకల్ : మండలంలోని బోడహట్యాతండాలో బొడ్రాయి ప్రతిష్ఠాపనను వేడుకగా నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు చేసిన బొడ్రాయితోపాటు సీతారామచంద్రస్వామి, ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు బోడ రమేష్, భూక్యా నవీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన


మరిపెడ రూరల్ : పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్ : మండలంలోని వీరారంలో కొత్తగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మతల్లి విగ్రహాన్ని పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ ప్రతిష్ఠించారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్ర హాజరై పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర హరినాయక్, మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య, ముదిరాజ్ కులపెద్దలు దుస్సా వెంకన్న, జెట్టి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఆశీస్సులుండాలి

ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులుండాలని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. తొలుత నాయకులు రాంచంద్రునాయక్‌కు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఐలుమల్లు, నర్సింహారెడ్డి, రఘునందన్ రెడ్డి, బుర్ర నవీన్, జెట్టి రాములు, హరిసింగ్, హరిచంద్రు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బీరన్న, అక్క మహంకాళి విగ్రహ..


గూడూరు : గొల్లగూడెంలో బీరన్న, అక్క మహంకాళి

గూడూరు : మండల కేంద్రంలోని గొల్లగూడెంలో బీరన్న, అక్క మహంకాళి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకగా జరిగింది. ముందుగా మూడ్రోజుల పాటు పూజారులు పూజలు నిర్వహించి బుధవారం రాత్రి విగ్రహ మూర్తులకు ధాన్యాధివాసం, ఫలాధివాసం, ధనాధివాసం, పుష్పాధివాసం, శయనాధివాసం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కుండె కిషన్, ప్రధాన కార్యదర్శి కోరె పాపయ్య, పెద్దగొల్ల మండల కొమురయ్య, సారగొల్ల మంగ చేరాలు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కురుమ గొల్ల సంఘ పెద్దలు చీర భిక్షపతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రధాన ద్వారం..


మహబూబాబాద్ రూరల్ : చైర్మన్, కౌన్సిలర్

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని వెంకటేశ్వర బజార్‌లోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గర్భగుడి ప్రధాన ద్వారాన్ని (గడప) వేద పండితుల సమక్షంలో ప్రతిష్ఠించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ గద్దె నీరజ రవి హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్ : యువత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఉద్యోగ సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో 'ఎవల్యూషన్ ఆఫ్ ప్రావిన్సియనల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా' అంశంపై అంబేడ్కర్ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, వీరస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి సాయం

కేసముద్రం : కేసముద్రం స్టేషన్ బ్రహ్మంగారి తండాకు చెందిన బాదావత్ బాలూ ఇటీవల ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందగా బాధిత కుటుంబానికి కారు డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు పింగిలి సంతోష్, కార్యదర్శి షేక్ నాగుల పాషా ఆధ్వర్యంలో డ్రైవర్లు సమీకరించిన గురువారం రూ.23,116లు నగదు సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలూ మృతి బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్, డ్రైవర్ల సంఘం మండల కోశాధికారి నాగబోయిన నర్సయ్య, ఉపాధ్యక్షుడు చిలుముల మహేష్, నాయకులు ఆకుల అనిల్, చందు, కిరణ్, మధు, రమేష్, ఉపేందర్, భరత్, అనిల్, మురళి, జగదీష్, కిషన్, సేవాలాల్, జుబేర్, గణేష్, శోభన్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.


సాయం అందిస్తున్న సంతోష్, తదితరులు